ANDHRA BHOOMI Phones: Editorial — 74083
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం ** Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111478

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆయుర్వేద ఇంజెక్షన్ల శిక్షణ

అన్ని రకములైన ఆయుర్వేద ఇంజెక్షనుల గూర్చి పోస్టు ద్వారా శిక్షణ బడసి సర్టిఫికేటు పొందండి. వివరములకై 25 పైసల తపాలా స్టాంపులు పంపవలెను.

ప్రిన్సిపాల్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదిక్ ఇంజెక్షన్స్
ఫోన్: 47071 (గవర్నమెంట్ రజిస్టర్డు)
శ్రీ ధన్వంతరీ నిలయం, చార్ మినార్ చౌరస్తా
పోస్టు ముషీరాబాద్ - హైదరాబాద్ - 20

సంపుటి 6 : సంచిక 261 ★ సికిందరాబాద్ 25-6-1966 శనివారం ★ 4 పేజీలు: 8 పైసలు

కరువు నివారణా పథకంలో రాయలసీమకు అధిక ప్రాధాన్యం

తుంగభద్ర ఎగువకాల్వ రెండవ దశ నిర్మాణానికి సంకల్పం : కడపలో ప్రధాని ప్రకటన

ఉక్కుఫ్యాక్టరీరాదని ప్రధాని అనలేదు: ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్ జూన్ 24 (పిటిఐ)

ఉక్కు కార్మాగారం గురించి ప్రధానమంత్రి నిన్న అన్న మాటల వల్ల రాష్ట్రప్రజలు నిరాశ చెందవలసిన అవసరంలేదని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు విలేకరులతో అన్నారు.

ప్రధానమంత్రి పెద్ద ఉక్కుకర్మాగారాల స్థానపరకు వ్యతిరేకం కాదని ఇప్పుడున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ముమ్మందు చిన్నతరహాకు నీలున్న చిన్నఉక్కు కర్మాగారాలను ఏర్పాటు చేయటానికి అభ్యంతరం లేదని అభిప్రాయ పడ్డారని ఆయన వివరించారు.

నిధుల కొరతవల్ల ఈ ఏడాది మాత్రం కొత్త ప్రాజెక్టులకు అవకాశం లేదని వివరణ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
కడప, జూన్ 24

ప్రతి సంవత్సరమూ అనావృష్టికి గురి అయే ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికపై కరువు నివారణకు రూపొందించ తలచిన జాతీయ పథకంలో రాయలసీమకు అధిక ప్రాధాన్యం లభిస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రకటించారు.

ఆ ప్రాంతాలలో కరువు నివారణా చర్యలు గైకొనడానికి బాలుగవ ప్రణాళికలో తప్పక నిధులు కేటాయించగలమని నేటిరాత్రి ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో పాల్గొనగా ఆమె ప్రకటించారు.

కరువు నివారణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలు గైకొనడం జరుగుతుంది. తరుచుగా కరువు తటస్థించే రాయలసీమలో సమగ్ర చర్యగా తుంగభద్ర ఎగువకాల్వ ద్వితీయదశ పథకాన్ని చేపట్టాలని సంకల్పించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికిరాష్ట్ర ప్రభుత్వం ఈవరకే పంపింది. మైసూర్ రాష్ట్రం మాత్రం ఇంకా వలసలోనే ఉన్నది. ఆ పథకాన్ని ఆంధ్రా మైసూర్ రాష్ట్రాలు రెండూ సమిష్టిగా నిర్వహిస్తారు.

అంతకు ముందు జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల పరిషత్తుల అధ్యక్షుల సమావేశంలోనూ కూడా కరువు నివారణ చర్యలగురించి ప్రధాని ప్రస్తావించారు.

అయితే కరువు నివారణా పథకవ్యయ వివరములను గురించి కాని, బాల్గవ ప్రణాళికలో ఆ పథకానికి కేటాయించే నిధుల గురించి కాని ఆమె ఏమీ మాటాడ ప్రాయంగా చెప్పలేక పోయారు.

కరువుకు గురియైనరాయలసీమ పరిస్థితిని చూస్తే తమ హృదయం పూర్తిగా తరించి పోయినదని బహిరంగసభలో పాల్గొంటూ ప్రధాని చెప్పారు.

కరువుబాధలకు గురియైన ప్రజలకు మరింత సహాయం లభింపచేయలేక పోయినందుకు తమ హృదయం విచారంతో నిండిపోయినదని ఆమె అన్నారు. జాతీయపథకంలో రాయలసీమకు అధిక ప్రాధాన్యమిస్తామని ప్రకటించినప్పటికీ, బాల్గవ ప్రణాళికపై ఇంకా నిర్ణయం జరగవలసేఉన్నది కాబట్టి దానిలో ఎంత నిధి కేటాయించేదీ స్పష్టంగా ఆమె చెప్పలేకపోయారు పథకాలను రూపొందించేటప్పుడు నిధులకుకాక లక్ష్యాలకే ప్రాధాన్యమివ్వాలని ఆమె అన్నారు. అయితే ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నకారణంగా ఈ సంవత్సరం కొత్తపథకాలేమీ చేపట్టకూడదని ఆమె స్పష్టంగా చెప్పారు.

ఈ ప్రాంత ప్రజలు విజ్ఞానస్తులూ, చట్టానికి బద్ధులై ఉండే వారు కాబట్టి పరిస్థితి ఇంతవరకు చరిత్ర మరొకవిధంగా ఉండేదని అంతకుముందు శ్రీ తిమ్మారెడ్డి అన్నమాటను ప్రస్తావిస్తూ హింసాత్మక చర్యలవల్ల అందోళనలవల్ల కరువు తొలగిపోదని ఆ పరిస్థితిని అధిగమించడానికి అన్ని విధాలా కృషి చేయడము సమగ్ర పరిష్కారానికి మార్గమని ప్రధానిచెప్పారు

తుంగభద్ర ఎగువ కాల్వ ద్వితీయ దశ పథకాన్ని త్వరలో మంజూరు చేయాలని కేంద్రం కోరుతున్నదని అంతకుముందు జిల్లాపరిషత్ అధ్యక్షుల సమావేశంలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

గండికోట ప్రాజెక్టు ప్రాముఖ్యం

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి, ప్రధానికి స్వాగతం చెబుతూదండి జాతి రాష్ట్రాల శాశ్వతజీవన పరిస్థితుల నివారణకు ఉద్దేశిస్తున్న జాతీయ ప్రణాళికలో భాగంగా ప్రాంతీయ పథకాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై చర్చలు జరపడానికిగాను ప్రజాశాఖ సంఘం, సంబంధించిన మంత్రివర్గాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానికి మాచిలారు.

తుంగభద్ర ఎగువకాలువ రెండవదశ పూర్తయితే ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర అనుమతి మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. గండికోట ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించి, కడపజిల్లా అభివృద్ధికి ఈ ప్రాజెక్టు అత్యావశ్యకమని చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వరంగల్ నుండి పోయంగారం ఆకుటలకు అక్కడకు వచ్చారు. సమావేశాలయం నుండి పట్టణానికివచ్చే దారిమైళ్ళ జాతి పోడవునా వేలాది ప్రజలు జారులుతీస్తు నిలబడి ప్రధానికి ఆత్మీయ స్వాగతం చెప్పారు. శ్రీమతి ఇందిరాగాంధీకొన్ని స్టాళ్లు కూడాను అక్కడికి దిగివెళ్ళి ప్రజల మధ్య పూలమాలలను స్వీకరించారు.

సోమవారం ప్రారంభమైన సంతోషకరమైన మాధ్యమికపై ప్రధానికి విజ్ఞప్తులతో నిండినవి. 10 లోటుల వ్యయం భాగల ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రణాళికలో భాగంగా మంజూరుచేయాల అవసరాలు ముందని జూన్ 27 కి యత్నం, కాపు అన్నారు.

బలవంతంగా హిందీని రుద్దే ప్రసక్తి లేదు

ప్రధాని ఇందిరాగాంధీ హామీ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
కడప జూన్ 24

దక్షిణ రాష్ట్రాల ప్రజలపై బలవంతంగా హిందీనిరుద్దే సంకల్పం ప్రభుత్వానికిలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి రాత్రి ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో పాల్గొంటూ చెప్పారు.

తెలుగు లేక మరొకభాషపై హిందీని ప్రవేశ పెట్టడం జరిగిందని. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలమధ్య వివిధరాష్ట్రాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగపడేట్టుగా హిందీ ఇంకా అభివృద్ధిచెందవలసిఉన్నదని ఆమె అన్నారు. అభ్యర్థిక సంఖ్యాకులు హిందీ మాట్లాడే వారు కావడమే హిందీకి ఆ స్థానం లభించడానికి కారణమని ప్రధాని చెప్పారు.

వచ్చే నెల 10 నుండి ఆఫ్గనిస్థాన్‌లో ఉపరాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 24 (యు ఎన్ ఐ)

ఆఫ్గనిస్థాన్ రాజు ఆహ్వానంపై ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ వచ్చే నెల10వ తేదీనుండి బాలుగురోజుల పాటు ఆఫ్గనిస్థాన్‌లో పర్యటిస్తారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీరు జూలై 12న విడుదల

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
కడప, జూన్ 24

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వచ్చే నెల 10వ తేదీన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడీ విషయం చెప్పారు. వరంగల్ నుండి కడప వెడుతుండగా శ్రీమతి గాంధీ విమానంలోనే ప్రాజెక్టును సందర్శించారు.

కాశ్మీర్ ప్రసావనకు పాకిస్తాన్ యత్నం

న్యూఢిల్లీ, జూన్ 24 (పి. టి. ఐ)

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో చర్చజరపాలని పాకిస్తాన్ భద్రతా మండలిని త్వరలో కోరనున్నదని పాక్ ప్రభుత్వంలో కాశ్మీర్ వ్యవహారాల మంత్రి అలీ అక్బర్ నిన్న రావల్పిండిలో ప్రకటించారు.

పాకిస్తాన్ కాంతియత విధానాలకు కట్టుబడి ఉన్నదని ఇండియాతో తమకు గల విశేషాలను గౌరవ పదంగాను, సామరస్య పూర్వకంగాను పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ వాంఛిస్తున్నదని అలీ అక్బర్ చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించినది.

గుల్బర్గా స్టేషన్ వద్ద రైలుపై అల్లరిమూక దాడి

పలువురు పోలీసులు, రైలింజన్ డ్రైవర్ క్లీనర్‌కు గాయాలు

సరిహద్దు వివాదంపై కమిషన్ నియామకానికి వ్యతిరేకంగా ఉద్యమం

గుల్బర్గా, జూన్ 24 (పి. టి. ఐ)

గుల్బర్గా రైలుస్టేషన్ వద్ద నిన్న సాయంకాలం 25 వేలమందిజనం పోలీసుబృందంపై రాళ్ళురువ్విన కారణంగా 21మంది పోలీసులు, ఒక సబ్ ఇన్‌స్పెక్టరు రాయచూర్ -పూనా పాసింజర్ రైలుకుచెందిన డ్రైవరు, క్లీనర్ గాయపడారు.

మైసూర్ -మహారాష్ట్ర సరిహద్దు వివాదంపరిష్కారానికి ఏకసభ్యకమిషన్‌ను నియమించాలన్న ప్రతిపాదనకు వ్యతిరేకంగా నిన్న ఇక్కడజరిగిన ప్రదర్శనలో భాగంగా రాయచూర్ -పూనా పాసింజర్ రైలు రాకోయే ముందు సుమారు 100మంది విద్యార్థులు రైలు పట్టాలపై పడుకొని వ్యాగ్రహం ప్రారంభించారు.

ఇంతలోనే సుమారు 25 వేలమంది జనంపోగై రైలుస్టేషన్‌లోకి ప్రవేశించకుండా ఆపివేశారు. జనం పెట్రోలులోకి ప్రవేశించి ప్రయాణీకుల వస్తువులను లూటీ చేయబారంభించారు.

జనం బేక్ బ్యాన్‌ను బద్దలుకొట్టి టికిటిలద్వారాలు సగులగొట్టి. పెట్రోలులోనుండి ఫ్యాసులు, బట్టలు ఎత్తుకు పోయారు.

రాష్ట్రంలో ఎరువుల వాడకం మూడురెట్లు పెరిగే సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 24

బాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రమునకు 11 లక్షల టన్నుల నత్రజని ఎరువులు కావలసి వుంటాయని అంచనా వేసారు.

1965-66 సంవత్సరంలో ఉపయోగించే ఎరువులను ప్రతిపదికగా తీసుకొంటే అని 1970-71వ సంవత్సరంనాటికి మూడు రెట్లకు పెరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 95 వేల టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారు 1970-71లో వీటి సంఖ్య 299 100 టన్నులకు పెరిగే అవకాశ మున్నది

ఆహారోత్పత్తిని పెంచడానికి ఎక్కువగా ఎరువులను ఉపయోగించే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పేరుపొందింది

విశాఖపట్నంలో కొత్తగూడెంలో పైపేటు రంగంలో ఏర్పాటు అవుతున్న రెండు ఎరువుల ఫ్యాక్టరీలలోను బాల్గవ ప్రణాళిక కాలంలో ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

కేరళలో టీచర్ల సమ్మె విరమణ

టిరువేంద్రం, జూన్ 24 (పిటిఐ)

కేరళలో ఉపాధ్యాయుల సమ్మెను విరమించినట్లు కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ జార్జిథామస్ నేటి సాయంకాలం ఇక్కడ ప్రకటించారు.

ఉపాధ్యాయులు సోమవారం నుండి మామూలుగా డ్యూటీకి తిరిగి వెళ్ళగలరని ఆయన చెప్పారు

రాష్ట్రం వివిధ ప్రాంతాలలోని మొత్తం 12 వేల ప్రభుత్వ పాఠశాలలు ఎయిడెడ్ పాఠశాలలను సోమవారం బాయి తిరిగి తెరుస్తారని విద్యా శాఖ కార్యదర్శి శ్రీ పి కె. అబ్దుల్లా పిటిఐ విలేకరితో చెప్పారు.

తమ సర్వేను నిబంధనలను మెరుగుపరచాలన్న కోర్కెలను పాటించడానికి సమ్మె చేయడానికి కారణాలు లక్షాముప్పైవేల మంది ఉపాధ్యాయుల నిర్ణయదృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మంతటా పాఠశాలలను ఈ నెల 22వ తేదీ నుండి నిరవధికంగా మూసి వేసిన విషయం పాఠకులకు విదితమే.

గవర్నరు పలవోదారు శ్రీ ఎస్.ఇ.ఎస్. రామవాలారి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో నేటి మధ్యాహ్నం చర్చలు జరిపినమీదట ఉపాధ్యాయులలో కొర్కెలలో కొన్నిటిని అంగీకరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. తత్ఫలితంగా సమ్మె విరమణకు నిర్ణయం గైకొన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి

ప్రధానికి వరంగల్ శాసన సభ్యుల మెమొరాండం

వరంగల్, జూన్ 24 (పి. టి. ఐ)

ఇరిగేషన్ పథకాలపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించవలసినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు వరంగల్ జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు శాసన సభ్యుల ప్రతినిధి వర్గానికి చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టుకు ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి అయ్యేట్లు చూడాలని యీ ప్రతినిధి వర్గం ప్రధానికి విజ్ఞప్తి చేసినది.

విజ్ఞాపన పత్రం ప్రధానికి సమర్పించినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికూడా అక్కడే ఉన్నారు. ఈ డామ్ నిర్మాణంపై వచ్చే రెండుసంవత్సరాలలో 20 కోట్లు వెచ్చించిన పక్షంలో 68-69 నాటికి 4 లక్షల ఎకరాలభూమి సేద్యంలోకి రాగలదని అన్నారు.

సంజీవయ్య, సుబ్బారెడ్డి నాయకత్వాన నడవాలని సంజీవరెడ్డి సలహా

ఉభయనాయకుల సమక్షంలో అనుయాయుల సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 24

శ్రీ యుతులు సంజీవరెడ్డి, సంజీవయ్య అనుయాయులు ఉభయ నాయకుల సమక్షంలో సమావేశమై పరస్పర నిర్ణయంపై స్పష్టీకరణలు కోరడానికి వేదిక్కడ అనుకోకుండా అవకాశం చిక్కింది.

అంబా దేవగంపేట విమానాశ్రయం వద్ద కలుసుకోవడం తటస్థించింది.

నిన్న మదరాసునుండిబయల్దేరిన శ్రీ సంజీవయ్య తిరిగి సమాసం ఇంజన్ కెడిపోగా వేదిక్కడఉండిపోవలసివచ్చింది శ్రీ సంజీవరెడ్డి నేను మదరాసు నుండి ఢిల్లీ వెళ్ళిపోతూ ఇక్కడ కొంతసేపు ఆగారు. తర్వాత ఉభయులూ కలిసిఢిల్లీ వెళ్లారు.

కాంగ్రెస్‌లో కాంగ్రెసును శక్తివంతం చేయడానికి శ్రీ సంజీవయ్య, శ్రీ సుబ్బారెడ్డి మార్గదర్శకత్వంలో పని చేయాలని శ్రీ సంజీవరెడ్డి తన అనుయాయులకు సలహా ఇచ్చినట్లు తెలిసింది జూలై 8,9,10 తేదీలలో నిర్వహించబడుతున్న ఇక్కడ జరిగే సమావేశంలో శ్రీ సంజీవరెడ్డి తమ్మిళ్ళకు తగిన నిర్ణయంపై అవసర స్పష్టీకరణలు చేస్తారు.

సమావేశాలయంవద్ద సమావేశమైన వారిలో ముఖ్యులు శ్రీయుతులు వి. సి. సుబ్బారెడ్డి, ఆదూమజాలీఖాన్, కొండ్రు వెంకటరామయ్య, గోట్లపాటి బ్రహ్మానందం, హుమదేవలాలాక్, ఎర్రం సత్యనారాయణ, జి. వెంకటస్వామి, ఎస్. వి. పట్టాభిరామారెడ్డి, కోటమర్తి అయ్య ప్రభృతులు

అంతకుముందు శ్రీ వి. సి. సుబ్బారెడ్డి, శ్రీ సంజీవయ్య గౌరవార్థం విందు ఏర్పాటు చేసారు.

ఓబులరెడ్డి విమర్శ

మాజీమంత్రి శ్రీ కె. ఓబులరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య కలయిక ఉద్దేశాలను విమర్శిస్తూ ఒక ప్రకటన జారీచేసారు.

ఈ ఉభయుల కలయిక ఉద్దేశ్యం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని తొలగించి పరిచడమేనని అయన వ్యాఖ్యానించారు. కాంగ్రెసులో ఐక్యతపాదించడమే ఆశయమైతే కౌన్సిల్ స్థానాలకు రెండుచోటల అభ్యర్థులపట్టికల సందర్భంగా ప్రతిపాదించారని అయన ప్రశ్నించారు రాష్ట్ర కాంగ్రెసు సమిక్యత కోరుకుంటే శ్రీ సంజీవయ్యతో జరిపిన చర్చలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సిద్ధంకావాలన్నారని శ్రీ సంజీవరెడ్డి ప్రశ్నించారు.

నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీ జి సి కొండయ్య ఇంకా సమర్థనానికి చెందిన శ్రీ ఎం. వి. రమీద్ శ్రీ అహమదుల్లా బాదరి బాజిరావన్ లు ప్రధానిని కలుసుకొని శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రానికి కలుకురాలేని సుస్థిర, సమర్థవంత పరిపాలనను గూర్చి వివరించారు.

జూన్ 28 న కౌన్సిల్ స్థానాలకు జరిగే ఎన్నికలలో కూడా ఏకీయకలయికకు పరిణామాలు దయల్పడకపోయాయి. ముఖ్యమంత్రి వి. సి. సి. అధ్యక్షుని సలహాతో 8 మంది అభ్యర్థులకు ఎక్కొక్కరికి 26 వోట్ల చొప్పున కేటాయించారు. అనధికారిక అభ్యర్థి అయిన శ్రీ సూర్యనారాయణరెడ్డికూడా వెయ్యగా ఇంకా 13 అదనపు వోట్లు మిగిలి ఉంటాయి.

నిరాదాయ వర్గాలకు నిత్యావసర వస్తువుల సరఫరాకు పథకం

దశలవారీగా అమలుపరచాలని వివిధ రాష్ట్రాల సహకారశాఖాధికారుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 24 (యు.ఎన్.ఐ)

అధికోత్పత్తి క్రమబద్ధమైన పంపిణీ అక్రమ వర్తకులైన వ్యాపారులపై తగిన చర్యలు గైకొనడమనే మూడు మార్గాల ద్వారా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరోధించాలని ప్రభుత్వం సలహాఇచ్చినట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యంచెప్పారు

వివిధ రాష్ట్రాల సహకారశాఖాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

సహకార స్టోర్సులద్వారామార్కెట్ ధరలను అదుపులో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన చెప్పారు.

వినియోగదారుల సహకార స్టోర్సుల ద్వారా నిరాదాయ వర్గాలవారందరికూ నిత్యావసర వస్తువుల సరఫరా చేయడానికి ఈ సమావేశంలో పథకాన్ని రూపొందించారు. వర్తమాన ఆర్థికసంవత్సరం ఆఖరుకల్లా ఈ పథకాన్ని అమలు పరచడం పూర్తి అవుతుంది. అదనంగా 1967 క్రొత్తమిక స్టోర్సులు పెద్దవగాలలో 43 డిపార్ట్‌మెంటల్ స్టోర్సులను 87 బోకుడు కాలాలను వచ్చేమార్చికల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆర్థిక స్వాతంత్ర్య సాధనకై స్వదేశ వస్తువుల వాడకానికి ఉద్యమం

వరంగల్ సభలో ప్రధాని విజ్ఞప్తి

వరంగల్, జూన్ 24 (యు.ఎన్.ఐ)

స్వాతంత్ర్య పోరాట కాలంలో విదేశ వస్తువులను బహిష్కరించి స్వదేశ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించిన ఉద్యమాన్ని నేడు తిరిగి ఆరంభించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేసారు.

అటువంటి ఉద్యమం జ్వాలా రాజకీయస్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నట్లే ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా సంపాదించుకోవాలని ఆమె అన్నారు.

దేశంలోని మారుమూల గ్రామాలికి సైతం మంచినీటి సౌకర్యాన్ని ఇరిగేషన్ పథకాలద్వారా కల్పించడానికి ప్రభుత్వం పథకాలనుమూపొందిస్తున్నది. నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ పథకాలను త్వరితగతి పూర్తి చేయడానికి చర్యలు గైకొంటున్నట్లుకూడా ఆమె చెప్పారు.

విద్యార్థులకు వైద్య పరీక్ష

క్యాంటీన్ నిర్వహణకై ప్రతి విద్యార్థికి నిర్బంధంగా వైద్య పరీక్ష జరిపించాలని వైద్య కళాశాల నూతన భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆమె మాచిలారు.

ఘన స్వాగతం

ప్రధాని ఇందిరాగాంధీ నేటి ఉదయం హైదరాబాద్ నుండి ఇక్కడికి వచ్చినప్పుడు ఆమెకు "వెహుల్రీబసం"స్వాగతం పలికారు. పరిసర గ్రామాలనుంచి వేలాది ప్రజలు వచ్చి,విమానాశ్రయంలో బారులు దొరికిన చోటల్లా నిలుచుని ఆమె విమానంనుండి దిగుతున్నప్పుడుహర్ష ధ్వానాలు చేశారు. అనంతరం అధికభాగం స్త్రీలు జాలజాలికలు ఉన్నారు.

ఆ మెకు రెవెన్యూమంత్రి శ్రీ మాశాల రామచంద్రారెడ్డి. ఆరోగ్య మంత్రి శ్రీ పై. శివలాల్ ప్రసాద్, ప్రాంతీయ సంయుక్తకుడు శ్రీ టి. హయగ్రీవాచారి, కలెక్టర్ శ్రీ ఎమ్. వి. పాలేం, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ రత్నారెడ్డి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

తరువాత ఆమె ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితోకలసికూపులేపిజీపులో బయలుదేరారు. శ్రీమతి ఇందిర వెళ్ళిన జాతిపొడుగునా వరంగల్ పట్టణాన్ని ఇరవై పదిలాంగా తోరణాలతోనూ అర్చికలతోనూ అందంగా అలంకరించారు. రోడ్డికిరువైపుల స్త్రీలు పురుషులు జాలజాలికలు ప్రక్కకురిసిపోయి ఆమెను చూడగానే హర్ష ధ్వానాలు చేశారు. వాన్ని తోట్ల ఆమెకు పుష్పాలు, పుష్పమాలలు సమర్పించారు.

సరిహద్దు కమిషన్ ఏర్పాటుకై ప్రధానికి వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 24 యు.ఎన్.ఐ

ఆంధ్రప్రదేశ్‌కు ఒకసరిహద్దు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, శాసన సభ్యులు శ్రీవావిలాలగోపాలకృష్ణయ్య ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రమధ్యప్రదేశ్, మహారాష్ట్ర మైసూర్, మద్రాసులతో ఆంధ్రప్రదేశ్‌కు గల సరిహద్దులనుగూర్చిపరిశీలించడానికి యీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంలో 1948 సెప్టెంబరు తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని గూర్చి ఆయన గుర్తు చేశారు.

బాగారుసాగర్ రెండవదశ నిర్మాణాన్ని బాలుగవ ప్రణాళికలోకి చేర్చాలని, గుంటూరులో బాగారుసా నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ఈ సమావేశంలో పథకాన్ని రూపొందించారు. వర్తమాన ఆర్థికసంవత్సరం ఆఖరుకల్లా ఈ పథకాన్ని అమలు పరచడం పూర్తి అవుతుంది. అదనంగా 1967 క్రొత్తమిక స్టోర్సులు పెద్దవగాలా

స్వరణ్ సింగ్ మాస్కో పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 24 (యు.ఎన్.ఐ)

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వచ్చేనెల 12వ తేదీ నుండి ప్రధాని వెంట రష్యాలో పర్యటిస్తారు.

తాసెంట్‌లో సమితి ఉపసంఘం సమావేశాలలో పాల్గొంటున్న అనంతరం విదేశీ వ్యవహారాల సేటి మంత్రి శ్రీ దినేష్ సింగ్, మాస్కోలో ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకుంటారు.

ఇటీవలివరకు మాస్కోలో రాయబారిగా పనిచేసిన శ్రీ టి. ఎన్. కౌల్ కూడా ప్రధాని వెంట మాస్కో వెళ్ళవచ్చునని తెలుస్తున్నది.

పంచాంగం

శనివారం, జూన్ 25

వ్యష్టిశ్రీ శాంద్రమాన విరాళవ సామ సంవత్సర ఆషాఢ శుక్ల పంచమి పాయంత్రం గం. 7-58 నిల వరకు పదువరి అష్టమి ఉత్తర పాయంత్రం గం. 6-38 నిల వరకు తర్వాత హస్త నక్షత్రం శాత్రి గం. 2-37 నిల నుండి గం. 4-08 నిల వరకు

దినము తయు సర్వసాధారణముగా శుభము ఉదయము గృహవాతియందు మార్పులకూ, క్రీడారంగ సంబంధ విషయములకు పెళ్ళు శుభకరం కూడా ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రులను డి సహాయాపేక్షకూ శుభముకాదు.

మధ్యాహ్న పాయంసమయములు బహిరంగ సభలకూ వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభముకాదు.

వ్యాపారరంగం;- మూలెలు, మూలెగింజలు, ప్రత్తి, జవసరాలు యదాతథముగా మండును. వెండిబంగారములు పట్టుకుడు. పేర్లు ధర తగ్గును.

ఆంధ్రభూమి

శనివారం 25, జూన్ 66

హరిస్తున్న జీవధారలు

రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగం తరవాత అసెంబ్లీ సమావేశం రేపటివరకూ వాయిదా పడింది. వర్షాకాల సమావేశం ప్రారంభం అయిన మరువాడే భారత ప్రధాని హైదరాబాదు రావడంతో రాజకీయ వర్గాల దృష్టి అటు మరలింది. ఐతే—గవర్నరు ప్రసంగం ముగిసినవాటి రాత్రే ప్రతిపక్షాల ప్రముఖులు కొందరు ఆ ప్రసంగంపై తమ అభిప్రాయాన్ని ప్రకటించి అసంతృప్తిని వెల్లడించారు. ఛప్పగా, నిస్సారంగా ఉందన్నారు. గవర్నరు ప్రసంగం అధికారికంగా ఒక లాంఛనం. అదే విధంగా ప్రతిపక్షాల ప్రముఖులు సైతం తమ అసంతృప్తినీ, విమర్శలనూ లాంఛన ప్రాయంగా వెలువరిస్తూంటారు. అంతా యంత్రపక్ గా నడిచిపోతుంది. ఎవరి ప్రత్యామ్నాయాన్ని వారునిర్వర్తిస్తారు

గవర్నరు ప్రసంగం నుండి ప్రతిపక్షాలవారు నిజంగా ఆశించేదేమిటి? అది ఏవిధంగా ఉన్నప్పటికీ వారు హర్షించరు; బాగుందని చెప్పరు. అలా చెపితే అవి ప్రతిపక్షాలెలాగవుతాయి? గవర్నరు స్థూలంగా రాష్ట్రస్థితిని సమీక్షిస్తారు తప్ప వివరాల జోలికి పోరు. ప్రతిసమస్యనూ చేరిస్తే అది మహాభారతమంత గ్రంథం అవుతుంది. ఆ సంగతి ప్రతిపక్షాలకు కూడా తెలుసు. ఐనాసరే ఆ ప్రసక్తి లేదనీ, యీ ప్రసక్తి లేదనీ అంటారు. ఎవరి సంప్రదాయాన్ని వారు పాటిస్తారు.

పాలసీ నిర్ణయాలను తీసుకునేది మంత్రివర్గం. అందువల్ల గవర్నరు ప్రసంగాన్ని సగౌరవంగా ఆలకించి, ఎటువంటి వ్యాఖ్యాలూ చేయకండా రాష్ట్రాధినేతను మన్నించడం సత్సంప్రదాయమేమోననిపిస్తుంది. అసెంబ్లీసమావేశంలో అన్ని సమస్యలనూ క్షుణ్ణంగా చర్చిస్తే యుక్తంగా ఉంటుందేమోననిపిస్తుంది. ప్రభుత్వం వేరు, రాష్ట్రాధినేత వేరుగదా! రాష్ట్రాధినేత పట్ల పార్టీలకు అతీతంగా వ్యవహరించడం వాంఛనీయం.

రాష్ట్రానికి సంబంధించిన ముఖ్య సమస్యలన్నీ యించుమించుగా గవర్నరు ప్రసంగంలో ఉన్నాయి. అంతకన్న ఎక్కువ సమస్యలను జోప్పించడం అసాధ్యం. సమస్యలకు అంతెక్కడ? కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మమా అని అవి తామరతంపరగా పెరుగుతూనే ఉన్నాయి. ఇంకా పెరుగుతాయి. గవర్నరు ప్రసంగం చప్పగా, నిస్సారంగా ఉండంలేదు. అర్థమేమిటి? స్థూలమైన సమీక్ష అలాగే ఉంటుందిగాని జిలుగులూ, మెరుగులూ, ఘాటూ ఎక్కడనుండి వస్తాయి?

అసలు సమస్య వేరేఉంది. మన ప్రజాస్వామ్యం విచిత్ర గతిలో నడుస్తున్నది. బాధ్యతాయుతమైన ప్రౌఢత్వం యింకా రాలేదు. ఇదే మార్గంలో నడిస్తే సుదూర భవిష్యత్తులో రాదు. బ్రహ్మాండమైన మెజారిటీ ఉంది కాబట్టి అధికార పార్టీకి ప్రతిపక్షాలంటే లక్ష్యంలేదు. వాళ్లు ఎంతటి సమంజసమైన, వివేకవంతమైన సూచన చేసినా, ప్రతిపక్షాలు చేశాయికాబట్టి పాలకవర్గం తోసిపుచ్చుతుంది. ప్రత్యక్ష ఉద్యమాలూ, సత్యాగ్రహాలూ, ప్రజా ప్రతిఘటనలూ — అంతవరకూ వస్తే తప్ప పాలకవర్గం చలించదు. ఏ సమస్య అయినాసరే బజారున పడాలి. అప్పుడు పాలకవర్గం కదులుతుంది. అంతేగాని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు విలువ ఉందనీ, వాళ్లూ ప్రజాప్రతినిధులేననీ, వాళ్ల సూచనలు సహేతుకంగా ఉంటే విధానాలను మార్చుకోవడం ప్రతిష్ఠకు భంగకరం కాదనీ అంగీకరించడు. అందువల్ల ప్రతిపక్షాలు కూడా నిస్పృహ చెంది మొండికెత్తాయి. నిష్పాక్షికమైన పరిశీలనపోయి అర్థరహిత సంఘర్షణ ఏకైక విధానంగా తయారైంది. ఈ పద్ధతిని పార్లమెంటరీ ప్రజాస్వామ్యమని ఎవరూ అనలేరు.

అందుకే సృజనాత్మకమైన జీవధారలు రాజకీయ రంగంలో హరించిపోయాయి. అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎటువంటి వక్రమార్గాలనైనా సరే అవలంబిస్తుంది. కాంగ్రెసును ఓడించడమొక్కటే ప్రతిపక్షాలకు ఏకైక ధ్యేయమైంది. పదవి అనేది దేనికోసమో కాంగ్రెస్ పార్టీ మరిచిపోయింది. ఒకవేళ కాంగ్రెస్‌ను ఓడిస్తే ఆ తరవాత ఏం చెయ్యాలో ప్రతిపక్షాలకు స్పష్టంగా తెలియదు. ప్రతిపక్షాలలో ఏ రెండింటికీ పొత్తులేదు. ఇలాంటి అవ్యవస్థలో సుమారు దశాబ్దన్నర నుండి జీవిస్తున్న ప్రజానీకం క్రమంగా సాంఘిక చేతన్యాన్ని కోల్పోయి వ్యక్తిగత స్వార్థాన్ని ఆరాధిస్తున్నది. ఎదురుగా చూడబోతే మాటలకూ చేతలకూ సంబంధం లేకండా ప్రవర్తిస్తున్న పాలకవర్గం; ఎడమొహం పెడమొహంగాఉన్న ప్రతిపక్షాలు.

ఎవరిని నమ్ముకోవడం? స్ఫూర్తినిచ్చే నాయకుడెవరు? అందువల్ల సంఘం అనేది లేకండా పోయింది. ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్న విడివిడి వ్యక్తుల సమూహం సంఘం ఎలా అవుతుంది? హృదయాలు, అంతరాత్మలు కొడిగట్టిపోయాయి. పెద్దచేప చిన్నచేపను మింగుతుంది. ధరలు పెరిగితే సంఘటితంగా ప్రతిఘటించే శక్తి లేదు. పాలకవర్గాన్ని దారికి తెచ్చే శక్తి అంతకన్నా లేదు. ఎవరిమట్టుకు వారు అడదారులు వెతుక్కుని జీవించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సంఘం, యిలాంటి పాలకవర్గం, యిలాంటి ప్రతిపక్షాలు, భారతీయ సృజనాత్మక శక్తులను తిరిగి ప్రజ్వలింప చేయగలవా? విజ్ఞులు ఆలోచించాలి.

ఆరోగ్యశాఖలను పటిష్టం చేయడం అత్యావసరం

కేంద్ర ఆరోగ్యమండలి సమావేశంలో డాక్టర్ సుశీలానయ్యర్ ప్రసంగం

బెజవాడ, జూన్ 24

గ్రామప్రాంతాల ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కృషి జరగాలని అందుకు ప్రాథమిక ఆరోగ్య శాఖలను పటిష్టం చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ వ్యవహారాల మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ కేంద్ర ఆరోగ్యమండలి 18వ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

అనేక రాష్ట్రాల ఆరోగ్య మంత్రులూ ఆరోగ్యశాఖల సలహాదార్లూ యీసమావేశానికి హాజరైనారు. ఈమండలి సమావేశం 1965లో బెజవాడలోనే జరిగింది

కేంద్ర ఆరోగ్యమండలి సమావేశానంతరం, అనేకజాతీయమండళ్లు సంస్థలు ఇక్కడ సమావేశం కానున్నవనీ చతుర్థ ప్రణాళికాలాలూ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా చర్చించే అవకాశం అనేక రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులకు యీవిధంగా అవకాశం ఏర్పడడం ముదావహమనీ, మొదటి మూడు ప్రణాళికలలోని ఆరోగ్యకార్యక్రమాలన్నీ పరీక్షలకు తట్టుకున్నాయనీ చతుర్థ ప్రణాళికా కాలంలోకూడ అవి కొనసాగించబడతాయనీ, శిశు మరణాలసంఖ్య తగ్గించడంలోనూ, అయుఃప్రమాణం పెంపుదలలోనూ, కొంతఅభివృద్ధి సాధించబడినదనీ డాక్టర్ నయ్యార్ చెప్పారు

కుటుంబ నియంత్రణ ప్రణాళిక ముఖ్యంగా తల్లులు శిశువుల సంక్షేమం విషయంలో-మన ఆరోగ్య కార్యక్రమాలలో అంతర్భాగమనీ, కుటుంబ నియంత్రణ పథకం ప్రయోజనాలు పల్లెసీమల వారికి కూడ విస్తృతం కావాలనీ కూడ అతడు చెప్పారు మొదటి మూడు ప్రణాళికలలోనూ, వైద్యసహాయం తగినంతగా సమకూర్చబడలేదనీ, జిల్లా ఆస్పత్రుల స్థాయిని పెంపొందించి ఆరోగ్య భీమా పథకాన్ని విస్తృతపరచి జిల్లా ఆస్పత్రులకు, వైద్య విద్యాబోధనా సంస్థలను అతరపరచాలని ఆమె సూచించారు.

ఆరోగ్య ప్రణాళిక

రాష్ట్రాలలోని ఆరోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలోని ప్లానింగు యూనిట్లను పటిష్టంచేస్తే తప్ప ఆరోగ్య ప్రణాళికను రూపొందించడం సాధ్యం కాదని ఆమె చెప్పారు, ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులను యితర రంగాలకు మళ్లించడానికి అంగీకరించకూడదనీ, పాంఫిక సంక్షేమ నిధులను అదాచేయబూనడం ప్రమాదకరమనీ, యీ విషయాన్ని తమ మంత్రిత్వశాఖ శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ డాక్టర్ నయ్యార్ చెప్పారు

మలేరియా, మశూచి, కుష్టు, క్షయ బోదవ్యాధి, కలరా వ్యాధుల నిర్మూలన కార్యక్రమాల ప్రగతిని ఆమె సమీక్షించారు. వర్తమాన సంవత్సరంలో; 203 31 మలేరియా యూనిట్లు దేశవ్యాప్తులలో మాటికి 5వ మందికి పరీక్షలు దశలో సేవచేశాయనీ, చతుర్థ ప్రణాళిక మొదటి సగం కాలం పూర్తయేసరికి, మలేరియా నిర్మూలన కృషి పూర్తిగాగలదని డాక్టర్ నయ్యార్ చెప్పారు. అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాలలోవున్న యూనిట్ల కృషి పరిమితం, పాకిస్తాన్, బర్మా, నేపాలులలోని మలేరియా నిర్మూలన కృషిపైన ఆధారపడి వుంటుందని ఆమె చెప్పారు.

మశూచి నిర్మూలన కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ కొత్తగా పుట్టిన శిశువులందరికీ టీకాలు వేయడానికి ఏర్పాట్లు జరగాలనీ శిశువు జన్మించిన కొలది వారాలలోపే టీకాలు వేయాలనీ, ప్రతిపాదగు లేక ఐదేళ్ళ కొకపారి లోగడ వేసిన వారికి తిరిగి టీకాలు వేయాలనీ, ఏటా బదోవంతు జనాభాకైనా తిరిగి టీకాలు వేయడం ప్రారంభించాలనీ ఆమె అన్నారు.

క్షయవ్యాధి నివారణ కృషి

చతుర్థ ప్రణాళికా కాలంలో దేశంలోని అన్ని జిల్లాలలో మాక్షయవ్యాధిని అదుపులోకి తీసుకురావాలని, రాష్ట్రప్రభుత్వాలు ముందడుగువేసి ప్రపంచ శిశు సంక్షేమనిధి యిస్తున్న సహాయాన్ని పూర్తిగా వినియోగించుకుని, సుమారు 35 లక్షల రూపాయల విదేశమారక ద్రవ్యాన్ని ఆదాచేయాలనీ, బెంగుళూరులోని జాతీయ క్షయవ్యవహారాల సంస్థలో కొన్ని జట్టకు శిక్షణ యిచ్చి, జిల్లాలలో చికిత్సా కేంద్రాలను వెలకొల్పి వారిని అక్కడికి పంపాలని ఆమె సూచించారు.

క్షయవ్యాధి నివారణ జాతీయ సంస్థలో అనేక మందికి శిక్షణయిస్తున్నారు. 178 బృందాలకు శిక్షణ ఇవ్వడం ఇప్పటికే పూర్తయిందనీ, ప్రస్తుతం మరో 24 బృందాలకు శిక్షణ ఇస్తున్నారు. బెంగుళూరులో మనమంతా ఇలా సమావేశమైనందుకు కాకతో సంతోషంగా ఉన్నదనీ, అక్కడికి విచ్చేసిన వారంతా క్షయవ్యాధినివారణ జాతీయ సంస్థను సందర్శించి అక్కడ ఎటువంటి శిక్షణ ఇస్తున్నదీ స్వయంగా తెలుసుకొని రావలసిందిగా కోరుతున్నాను.

దేశంలో కలరావ్యాధి దాదాపు పూర్తిగా నివారించడం జరిగిందనీ, అయితే కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో కలరా కేసులు ఏటా కన్పిస్తున్నాయనీ మధ్య మధ్య ఇది విజృంభించడ కూడా జరుగుతున్నదనీ ఈవ్యాధి నివారించడానికిగాను రక్షితజల సరఫరా చేయవలసి ఉన్నదని దేశంలో అన్నిచోట్ల మలమూత్రాదులు దూరంగా పారవేసేందుకు సరియైన ఏర్పాట్లు జరగాలని అయన తెలియజేశారు.

ఎనిమిదిరాష్ట్రాలలో ఏటా వచ్చే 48 జబ్బులలో కలరా నివారణకై టీకాప్రక్రియ జరపాలని ఉద్దేశిస్తున్నట్టు ఇదివరకే ప్రకటించినట్టు ఇప్పుడు కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నారు. దీనితో పాటు మూడు ప్రాంతీయ కేంద్రాలు వెలకొల్పడం జరుగుతున్నది. చతుర్థ ప్రణాళికా కాలంలో కలరా, బోదవ్యాధి కుష్ఠువ్యాధి క్షయవ్యాధినివారణ చాలవరకు సాధ్యం కాగలదని ఆశిస్తున్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణకు పట్టణ గ్రామప్రాంతాలలో శుభ్రమైన నీరు సరఫరా చెయ్యడం పారిశుద్ధ్యం కాపాడడం అత్యావశ్యకమని గుర్తించబడింది ఒక్క పట్టణ ప్రాంతాలలోనే ఇట్టి సౌకర్యాలు కన్పించడానికి దాదాపు 1000 కోట్లు వ్యయం కాగలదని భావించబడుతోంది ఇతర ప్రాంతాలలోకంటె ముందు కలరావ్యాధి ఏటా వస్తున్న ప్రాంతాలలో నుంచినిటి సరఫరా; మురికినీటి పారుదల పథకాలు శీఘ్రంగా అమలుజరపవలసి ఉన్నది.

కుటుంబ నియంత్రణ

ఆరోగ్య, కుటుంబనియంత్రణ కార్యక్రమాలు అమలుజరపడానికి నర్సులు, సహాయక నర్సులు, మంత్రసానులు ఇంకా ఎక్కువ మంది అవసరం. 1965 డిశంబరు 31వ తేదీ నాటికి 18 500 మంది సహాయక నర్సు — మంత్రసానులకు శిక్షణ ఇచ్చారు. వీరుకాక మరో 19000 మంది మంత్రసానులకు శిక్షణ ఇచ్చారు 4వ ప్రణాళికలో ఇంకా ఎక్కువ మందికి ఇటువంటి శిక్షణ ఇవ్వాలని ఉద్దేశిస్తున్నారు. దేశంలో శిక్షణ పొందిన ఈ నర్సులసంఖ్య 45000 మాత్రమే. చతుర్థ ప్రణాళికలో మరో 45000 మందికి శిక్షణ ఇవ్వాలని ఉద్దేశించ బడింది.

గత సంవత్సరం దేశంలో కల 87 వైద్య కళాశాలలలో 10 625 మంది విద్యార్థులను చేర్చుకొన్నారు. చతుర్థ ప్రణాళికలో మరికొన్ని వైద్య కళాశాలలు వెలకొల్పి సుమారు 20,000 మంది విద్యార్థులను చేర్చుకోవాలని ఉద్దేశిస్తున్నారు,

ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు సహాయ, సహకారాలు అందజేసినందుకు కేంద్ర మంత్రి కృతజ్ఞత తెలియ చేశారు. చతుర్థ ప్రణాళికలో కూడా అటువంటి సహాయ సహకారాలు అందగలవని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తపరచారు.

బోధన్‌లో నాటక ప్రదర్శన పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 24

బోధన్‌లో స్థానిక వర్తకసంఘం ఆధ్వర్యాన గత శుక్రవారం నుండి ఆదివారం వరకు జరిగిన నాటక పోటీలలో 16 నాటకాలు ప్రదర్శనకు ప్రదర్శించారు. పోటీలలో ప్రదర్శితమైన నాటకాలలో నిజామాబాదులోని గోమతి నాట్యమండలి ప్రదర్శించిన "కీర్తిశేషులు" తెలుగునాటకం ఉత్తమమైనదిగా పోటీల న్యాయనిర్ణేతలు నిర్ణయించారు. ఆదివారం రాత్రి జరిగిన బహుమతి ప్రదానసభకు నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. రాజారెడ్డి అధ్యక్షత వహించారు.

హిందీ అభివృద్ధికి పత్రిక

న్యూఢిల్లీ, జూన్ 24

విద్యా మంత్రిత్వశాఖ కూలుకు కేంద్ర హిందీ డైరెక్టరీ కార్యాలయం వారు ప్రతిసంవత్సరం "హిందీ డైరీ" ఒకటి ప్రకటించాలని నిర్ణయించారు. హిందీని అభివృద్ధి పరచటానికి, ప్రచారం చేయటానికి ఉద్దేశించిన వివిధ కార్యక్రమాల ప్రగతిని సంబంధించిన సమాచారం దీనిలో ఉంటుంది.

కేంద్ర మంత్రిత్వశాఖలు, విభాగాలు రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద హిందీ సంస్థలు అమలు పరుస్తున్న పథకాలను గూర్చి సమాచారం దీనిలో ఇస్తారు.

ఆగస్టు 15వ తేదీ నాటికి వెలువడుతుందని ఆశిస్తున్నారు,

నెహ్రూ బహుమతులకు ప్రతిపాదనలు పంపే గడువు పొడిగింపు

న్యూఢిల్లీ జూన్ 24

అంతర్జాతీయ సామరస్య పాధనకై కృషి చేసినవారికి నెహ్రూ శిఖరపు 1965వ సంవత్సరపు బహుమతులు ఇవ్వడానికి ఏర్పాటైన నిర్ణాయక సంఘానికి వివిధ సంస్థలు పేర్లు సూచించడానికి గడువు తేది 1966 ఆగస్టు 31 వరకు పొడిగించారు. అయా సంస్థలు లేక సంఘాలు తమ ప్రతిపాదనలు భారత సాంస్కృతిక వ్యవహారాల సంఘానికి (అజాద్ భవన్, న్యూఢిల్లీ, అందచెయ్యవలసి వుంటుంది ఈ నిర్ణాయక సంఘంలో పూర్వపు సభ్యులు మన పార్లమెంటు సభ్యులు సమితిలో సభ్యత్వంగల దేశాల ప్రభుత్వ ప్రతినిధులు సమితి కార్యదర్శి శాంతి అంతర్జాతీయ సామరస్యసాధనకై కృషి చేస్తున్న వివిధ సంఘాలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు విశ్వవిద్యాలయాలలో చరిత్రాది అధ్యయనశాఖల అధిపతులు, సమితిలో ప్రజాచరిత్ర్యాన్వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థలలో పని చేయడానికి వెళ్ళిన ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించినవారు, సమితిలో సభ్యత్వంగల దేశాలలో భారతీయ ప్రతినిధిసంఘాల నాయకులు భారత దేశంలోని విదేశీ ప్రతినిధిసంఘాల నాయకులు ఇందునిమిత్తం ప్రతిపాదనలు పంపవచ్చును. విడిగా వ్యక్తులెవరూ ఈ బహుమతికి మిత్తం దరఖాస్తులు పంపుకోడానికి వీలులేదు.

ఈ బహుమతికింద లక్షరూపాయలు నగదుతోపాటు ప్రశంసాపత్రం కూడా ఇస్తారు. ఈ సొమ్ము మొత్తం విదేశీ మారకంలోకి మార్చుకొనవచ్చును అంతర్జాతీయ సామరస్య పాధనకై కృషి చేసినవారుగా నిర్ణయించిన ఇద్దరు వ్యక్తులు కలిసి ఈ బహుమతిఇవ్వవచ్చును. జాతి, కుల, మత, స్త్రీ పురుష వివక్షత లేకుండా ఎవరికైనా ఈ బహుమతి ఇవ్వవచ్చును. అయితే శాంతి అంతర్జాతీయ సామరస్య పాధనకై కృషిచేసిన సంస్థలకు ఈ బహుమతి ఇవ్వరు,

ధాన్యాల దిగుమతులను ఆపివేసే ప్రసక్తి లేదు

రాష్ట్ర శాసనసభ్యుల సమావేశంలో ప్రధాని ప్రకటన

హైదరాబాద్ జూన్ 24

[ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి]

పి. ఎల్. 480 కింద ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడాన్ని అచిర భవిష్యత్తులో ఆపివేసే అవకాశం లేదని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ చెప్పారు.

రాష్ట్ర శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అరంభంలో తాను ఈ పి. ఎల్. 480ని వ్యతిరేకించినప్పటికి. ఇప్పుడు దీని కింద దిగుమతి అవుతున్న ధాన్యాలను ఆపాలని తాను భావించ జాలనని ఆమె చెప్పారు.

దీనిపైవిమర్శలు వస్తున్నాయి. అయినప్పటికీ, ప్రజలు ఇబ్బందులను తొలగించడానికి వీటిని కొనాపాగించక తప్పదు. దేశంలో ఆహార సరఫరాను అధికం చేయడానికి సర్వశక్తులూ కృషిచేయాలని అమెరికా భారత ప్రభుత్వాలు రెండూ భావిస్తున్నాయి అని ఆమె అన్నారు.

ప్రజలుతీవ్రకర్మనిష్ఠులై క్రమశిక్షణా బద్ధులైన పక్షంలో వీటిని త్వరగా చేమని చేయడం సాధ్యమవుతుంది కిర్లోహామాటుగా చెప్పాలంటే మన దేశంలో ఈ క్రమశిక్షణ కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాలలోని ప్రజలు ప్రపంచమంతటా బియ్యానికి కొరత ఉందని పూర్తిగా తెలిసికూడా, తమకు కేవలం బియ్యమే కావాలని కోరుచున్నారు. అనిఆమె అన్నారు

దేశవిస్తృత స్వరూపాన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొనే స్థానికసమస్యలను పరిశీలించాలని, అందరికీ అంగీకారయోగ్యమైన నిర్ధారాలను కనుగొనడానికి, సహకారం, సమష్టి కృషి పెంపొందించటానికి కృషి చేయాలని ప్రధాని చెప్పారు, ఈ భావం మనలో బలపడితే, వచ్చే పదేళ్ళలోనే దేశం ఆర్థికంగా స్వయం పోషకం అవుతుందనడం వనశెట్ట సందేహము లేదని ఆమె చెప్పారు

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన రాష్ట్రమని అంతకుముందు ముఖ్యమంత్రి చెప్పిన సంగతిని ప్రస్తావిస్తూ, దీనినిమనం పక్క రాష్ట్రంతో పోల్చిచూస్తున్నాం అనే మాటపై దానికి జవాబు ఆధారపడి ఉంటుదన ప్రధాని చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌తో సహా అనేక ఇతర రాష్ట్రాలతో పోల్చిచూసినప్పటికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిచెందిన రాష్ట్రమే. నిజానికి మన దేశమంతా వెనుకబడి ఉన్నదని ఆమె చెప్పారు

శ్రీమతిఇందిరప్రధాని పదవీస్వీకారం చేసినప్పటినుండీ ప్రజాసమస్యల పరిష్కారం అసాధారణ ప్రజ్ఞాప్రాభవాలను ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రశంసించారు. అనుకూల పరిస్థితుల్లో కఠిన నిర్ణయాలను చేయగలిగే కార్యదక్షతతోనే కాయకత్వం అమిడి ఉంటుందనీ, ఇందిర దూతాయి విజయవంతగిస్తూ నిర్ణయించడం ఇటువంటిదేనని అయన అన్నారు.

వాగార్జునసాగర్, తుంగభద్ర హైలెవల్ కెనాల్ ప్రాజెక్టులకు పారలోపల పనం చేయడానికి తన ఆహ్వానాన్ని అంగీకరించినందుకు ముఖ్యమంత్రి ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తియితే మన దేశం ఆహారధాన్యాలలో దిగుమతులపైఆధారపడి బ్రతకనవసరం లేకుండా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రముఖ పాత్ర నిర్వహించగలదని ఆయన చెప్పారు.

అంతకుముందు ప్రధానికి స్వాగతం చెపుతూ శ్రీమతిఇందిర పదవీస్వీకరించిన అనతికాలంలోనే భారత ప్రజానీకం హృదయాలపైగాఢమైనముద్రవేశారని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. మల్లారెడ్డి అన్నారు.

ఉక్కు కర్మాగారం వెలకొల్పడం గురించి ప్రస్తావిస్తూ, రాజ్యాంగ బద్ధమైన మార్గాలు విఫలమైన పక్షంలో ఆందోళనకు అంకురార్పణం జరుగుతుందనీ అణ్రదులబ్యాయబద్ధమైన స్వల్పమైన ఈ కోరికను నిరాకరించవలదనీ, ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

వాగార్జునసాగర్ శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల ప్రాముఖ్యతమఆయన వివరించారు. వీటివల్ల రాష్ట్రానికేకాక, మొత్తందేశానికే ఒకగూడగల ప్రయోజనాలను వివరిస్తూ, ఈ లైహెడ్ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అధిక ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య వందనసమర్పణ చేశారు.

ఆచినరసింహాచార్యులకు ప్రభుత్వ సత్కారం

హైదరాబాద్, జూన్ 24 ఎన్.ఎస్.ఎస్)

కరీంనగరంజిల్లా సిరిసిల్ల తాలూకా అవుసూర్ వాస్తవ్యులైన ప్రముఖపండితులు శ్రీ ఆచినరసింహాచార్యులకు రాష్ట్రప్రభుత్వం గౌరవ సూచకంగా 116 రూపాయల నగదు మొత్తాన్ని బహూకరించినది

రోడ్డు రవాణా సిబ్బందికి తాత్కాలిక సహాయానికై ఎ.ఐ.టి.యు.సి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 24 (పిటిఐ)

రోడ్డు రవాణా పరిశ్రమల సిబ్బందికి వెంటనే తాత్కాలిక సహాయం జారీ చేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఎ.ఐ.టి.యు.సి. విజ్ఞప్తి చేసింది.

ప్రజావాణి

గోలకొండకు బస్సులు వేయడం అవసరం

అర్యా!

రాజధానీ నగరంలో చారిత్రక ప్రసిద్ధగల గోలకొండకు నగరంలోని ముఖ్య కేంద్రాలనుండి ఆర్. టి. సి. బస్సులు లేకపోవడం పెద్దలోపంగా ఉంది గోలకొండ ప్రాంతంవిస్తీర్ణమైన ప్రదేశం కాదు ఇదినగరంలో విడివడి కూడా లేదు. ఇక్కడ నివసిస్తున్న పర్యటకులు నగరానికి వచ్చిపోవడానికి బస్సు సౌకర్యాలు లేక చాలా బాధపడుతున్నారు. స్థానిక ప్రజలకు కాకుండా గోలకొండను చూడడానికి ఆసక్తిగల వచ్చే వందలాది యాత్రికులకుకూడా రాక పోకలకు చాలా ఇబ్బంది అవుతున్నది. ప్రతిదినం పాఠశాలలకు వెళ్ళి వచ్చే విద్యార్థులు ఉద్యోగుల ఇక్కట్లు చెప్పనే అవసరంలేదు.

వామమార్గంగా నడుస్తున్న కొన్ని ప్రైవేటు బస్సులవల్ల ప్రజలకు ఆశించే ప్రయోజనం లభించడంలేదు వారు డబ్బులు ఎక్కువగా తీసుకోవడమేకాక వేళలు పాటించకపోవడం. బస్సుల్లో అవసరానికిమించిన జనాన్ని ఎక్కించుకోవడం వంటి అసౌకర్యాలుకూడా కలిగి చదవంవల మరీ ఇబ్బందిగా ఉంది.

రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ ఉనికియందైనా శ్రద్ధగా ఆలోచించనగరంలోని ముఖ్య కేంద్రాలన్నిటినుండీ ప్రత్యేకంగా కోరితినుండి గోలకొండకు బస్సులు నడపాలని కోరుతున్నాము.

ఎస్. నరేందర్

హైదరాబాదు

కె ఎస్ ఎన్ ఎం రాజు

* * * *

బండమీది పల్లెలో పశుగ్రాసానికి కటకట

అర్యా!

వర్షాభావంవల్ల పంటలు పోయి ఆహార ధాన్యాలకు మాత్రమే కాదు. పశువుల గ్రాసానికి కూడా తీవ్రమైన కొరతఏర్పడింది. మాగ్రామం బండమీది పల్లెలోనూ చుట్టుపక్కల ఉన్న ధర్మాపురం, రమిస్తాపురం, కోడూరు మొదలైన గ్రామాలలోనూ పశువులమగ్రాసం ఎక్కడో ఒకచోట పరిగడ్డి ఉన్నా అది కొనివేసే ఆర్థికస్తోమత లేక పేదరైతులు చాలా ఇక్కట్లపాలవుతున్నారు. పరిగడ్డ మోపు 16 రూపాయలకుకొనుట కూడాలాభకరంకాదు. పచ్చిగడ్డి లేకపోయినా, పశెట్ల అకులో తెచ్చి తినిపిద్దామనుకొన్నా. ఎటు చూచినా ఎండిన మోడులేకన్న చెట్లున్న అనులు కనిపించడంలేదు.

ఈ పరిస్థితుల్లో తాము పెంచి పోషించిన పశుసంతతి మేత లేక మలమలమాడి తమ కళ్ళముందే ప్రాణాలు విడుస్తున్నా, ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలో కన్నీళు గుక్కుకొంటున్నారు పేద రైతులు.

ప్రభుత్వం, ఈ దారుణ పరిస్థితులను గమనించి, వ్యవసాయానికి రైతు జీవనానికీ ఆలంబనమైన పశుసంతతిని రక్షించడానికి పూనుకోవాలనీ, పశుగ్రాసం కొనుక్కోవడానికి రైతులకు ఋణ సహాయం చేయాలనీ మనవి చేస్తున్నాను.

బండమీదిపల్లె జి. బాబన్న గౌడు

* * * *

బొలారంలో బస్సులు

అర్యా!

బొల్లారం రూటులోపడితే బస్సుల వల్ల చాలాయిబ్బంది వున్నది. బస్సులను స్టాపులవద్ద ఆపటంలేదు. బస్సులు నిండివున్నప్పటికీ స్టాపులవద్ద ఆపటం అవసరం. ఆఫీసు స్కూలు టైములలో ఎక్కువగా వేయాలి

సికింద్రాబాద్ ఎల్. టి. కుమార్

* * *

బోధన్ పాఠశాలలో నిర్బంధ విరాళాలు

అర్యా,

బోధన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులనుండి 2 రూపాయలు మొదలుకొని 25 రూపాయల వరకు నిర్బంధంగా విరాళాలు వసూలు చేస్తున్నారు. విరాళాలకు విద్యాశాఖమిట అధ్యక్షుని సంతకంతో ఇచ్చిన రసీదులను విద్యార్థులు పాఠశాలకు వెళ్ళగానే తరగతి ఉపాధ్యాయులు తీసుకొంటున్నారు,

ప్రభుత్వం విరాళాలు వసూలు చేయవద్దంటున్నది. ఇక్కడ ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలలోనే విరాళాలు వసూలు చేస

వాణిజ్యభూమి

బొంబాయిస్టాక్ మార్కెట్‌లో ఈక్విటీ షేర్లధర తగ్గుదల

బొంబాయి, జూన్ 24

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో సామాన్యంగా జరిగిన వ్యాపారంలో పెట్రోకెమికల్ షేర్ల ధరలు తగ్గుదల చూపాయి.

ఈక్విటీ షేర్ల ధరలు ఇంచుమించు క్రిందటిముగింపు ధరలస్థాయిలో ప్రారంభమై క్రమేణా తగ్గుదల చూపాయి.

ఇండియన్ బ్యాంక్స్ షేర్లధర 27-75 నుండి 27-50కి తగ్గగా బాటా షూస్ షేర్ ధర క్రిందటి ముగింపు ధర 165-50 నుండి 154-75కి తగ్గింది. హిందుస్థాన్ మోటార్స్ షేర్ల ధర 17-62 వద్ద మార్పులేకుండా ముగియగా కాలాలోకోమోటివ్స్ షేర్ల ధర 259-00వద్ద మెరుగుగాఉంది.

కాటన్ టెక్స్టైల్స్‌లో సెంచరీ మిల్స్ 559-50కి కేసనల్ రేయాన్స్ షేర్లధర 477-00కి, స్టాండర్డ్ మిల్స్ 415-00కి తగ్గాయి. ఇండియన్ డైస్టఫ్ షేర్ల ధర 244-00కి 240-50కి మధ్య హెచ్చుతగ్గులుండి, కాలా కెమికల్స్ 21-00కి స్వల్పంగా పెరిగింది.

గవర్నమెంట్ సెక్యూరిటీలలో 3 శాతం (1986) కేంద్ర రుణం 58-85 4 శాతం (1980) కేంద్ర రుణం 93-90

షేర్ల ధరల పోకడ:- (పి. టి. ఐ) (కాగితాలలోని అంకెలు తగ్గుదలను సూచిస్తాయి)

